నవంబరు 17 నుండి 25 వరకు

పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. నవంబరు 16న అంకురార్పణం నిర్వహించను న్నారు.

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 15 అక్టోబరు 2025 8 పేజీలు

ఆరోగ్యకరమైన పిల్లలతోనే..

ఆరోగ్యకరమైన దేశం నిర్మాణం

- పౌష్టికాహారం ప్రతి తల్లి బాధ్యత
- కలెక్టరేట్‌లో జాతీయ పోషకాహార మాసోత్సవం
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆరోగ్యకరమైన పిల్లల ద్వారానే ఆరోగ్యకరమైన దేశం నిర్మితం అవుతుందని, ప్రతి తల్లి తన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. తిరుపతి కలెక్టరేట్‌లో జాతీయ పోషకాహార మాసోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.., 2018లో ప్రారంభమైన పోషణ్ అభియాన్ ద్వారా అంగన్వాడీ సెంటర్ల ద్వారా పిల్లలు, గర్భిణీలు,

2లో

జీ"డీ" నెల్లూరులో...

అధ్యక్ష పీఠం ఎవరికో...!?



- అభ్యర్థులను ప్రతిపాదించిన టిడిపి రాష్ట్ర అధిష్టానం
- కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ
- త్రిసభ్యకమిటీ ప్రతిపాదనలు ఉత్తుత్తిదేనా..
- పట్టు సాధించిన ఎమ్మెల్యే థామస్
- అసమ్మతిలో కీలక నేతలు,క్యాడర్

విశాలాంధ్ర - వెదురుకుప్పం: జీడి నెల్లూరు నియోజకవర్గ పరిధిలో మండల అధ్యక్షుల పదవుల కోసం చాలాకాలంగా నేనా నువ్వా అన్న చందంగా ఎవరికి వారు పదవి దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఈ క్రమంలో ఒక్కో మండలానికి ముగ్గురు నలుగురు నేతలు పోటీలు పడ్డారు.సంస్థాగత ఎన్నికల కోసం నియమించిన త్రిసభ్యకమిటీ ముందు ఆరు మండలాల నుంచి అభ్యర్థనలు సమర్పించారు.ఇది జరిగి నెలలు గడిచినా అధ్యక్షుల నియామకాలు జరగలేదు..కాగా మరోసారి తెలుగుదేశం పార్టీ అధిష్టానం సంస్థాగత ఎన్నికల పై దృష్టి సారించింది.గత శుక్రవారం

2లో

పల్లెకు బెల్ట్ కిక్కు



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడునియోజకవర్గం. వరదయ్యపాలెం మండలంలోనీ కొన్ని గ్రామాల్లో మద్యం దుకాణాలు పోట పోటీగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి.పల్లె పట్నం అని తేడా లేకుండా గ్రామాల్లో నివసించే ఇంట్లోనే బెల్ట్ దుకాణాలుగా మారుతున్నాయి. ధరలు పెంచి బహిరంగ ప్రదేశాల్లో ఎక్రయాలు చేపడుతున్నారు.అయిన సంబంధించిన అధికారులు తమకు ఏమాత్రం పట్టదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో బిల్ షాపులు ఎక్కడన నిర్వహిస్తే బెల్ట్ తీస్తామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. లైసెన్సులో బార్ల నుంచే ముందు సీసాలు అధిక ధరతో సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు వాపోతు న్నారు. దీంతో గ్రామాలో బెల్ట్ షాపులు మూడు పూలు ఆరు కాయలుగా చదునుగా సాగుతుంది. ఇకనైనా ఉన్నతాధికారుల స్పందించి బెల్ట్ షాపుల నుంచి గ్రామాన్ని రక్షించాలని గ్రామస్తులు ప్రాధాయపడుతున్నారు.

జిల్లాను పర్యాటకంగా..

అభివృద్ధి చేయాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా పర్యాటక అభివృద్ధికి సంబంధిత అధికారులు కృషి చేసి జిల్లాను పర్యాటక రంగంలో ముందంజలో ఉంచే విధంగా సంబంధిత యంత్రాంగం సమిష్టిగా కృషిచేయాలన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ డిఆర్ఓ మో హన్ కుమార్ ఆర్డిఓ శ్రీనివాసులు పర్యాట కశాఖ ఆర్డి రవణ ప్రసాద్ దేవదాయ శాఖ సహాయక కమిషనర్ చిట్టెమ్మ,

2లో

పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) బ్రహ్మోత్సవాల సన్నాహకంగా నవంబరు 11న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడతారు. ఈ ఉత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు నిర్వహించనున్నారు. వాహనసేవల వివరాలు: 17న ధ్వజారోహణం (ధనుర్ లగ్నం), చిన్నశేషవాహనం, 18న పెద్దశేషవాహనం, హంసవాహనం, 19న ముత్యపుపందిరి వాహనం, సింహవాహనం, 20న కల్పవృక్ష వాహనం, హనుమంతవాహనం, 21న పల్లకీ ఉత్సవం, గజవాహనం, 22న సర్వభూపాలవాహనం, స్వర్ణరథం, గరుడవాహనం, 23న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలు, 24న రథోత్సవం, అశ్వవాహనం, 25న పంచమీతీర్థం, ధ్వజావరోహణం నిర్వహించనున్నారు.

అధ్యక్ష పీఠం ఎవరికో...!?

(మొదటి పేజీ తరువాయి) నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క పేరును ప్రతిపాదిస్తూ టిడిపి అధిష్టానం ఆయా మండలాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మెసేజ్ పంపారు. పార్టీ ప్రతిపాదించిన అధ్యక్షుడిని అంగీకరిస్తున్నారా లేక తిరస్కరిస్తు న్నారా ఆప్షన్ ఆప్షన్ ద్వారా కోరారు. ఈ క్రమంలో మండలంలోని ఎక్కువమంది కార్యకర్తలు అధిష్టానం ప్రతిపాదించిన పేరును ఆమోదిస్తే, అతనిని అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం ప్రకటించనుంది. సగం కంటే ఎక్కువ మంది వ్యతిరేకిస్తే, మరో అభ్యర్థిని పార్టీ అధ్యక్షుడిగా ప్రతిపాదించే అవకాశం ఉందని తెలుస్తోంది. నియోజ కవర్గంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్నిక కోసం పరిశీలకులను, త్రిసభ్యకమిటీ ని నియమించి, కసరత్తు చేసినా చివరకు స్థానిక ఎమ్మెల్యే థామస్ ఇచ్చిన అభ్యర్థుల జాబితాకు అధిష్టానం కార్యకర్తల అభిప్రాయ సేకరణకు పంపడం పై పార్టీ శ్రేణుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఇప్పటికే వర్గాలుగా చీలిపోయి ఎవరికి వారు అసమ్మతి వెలుబుచ్చుతున్న పరిస్థితి. నియోజకవర్గంలో మూడు దశాబ్దాల కాలంగా ప్రతిపక్ష పాత్రల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న సీనియర్ నేతలను పార్టీ అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం వల్లే వర్గాలకు కారణంగా ప్రచారం జరుగుతోంది. నిజానికి గంగాధర నెల్లూరు నియోజకవ ర్గంలో మండల పార్టీ అధ్యక్షుల ఎన్నిక అధిష్టానానికి తలనొప్పిగా మారిందని చెప్పొచ్చు. స్థానిక ఎమ్మెల్యే థామస్ మండలానికి ఒకే పేరును తొలినుంచి ప్రతిపాదిస్తున్నారు. అయితే ఆయన వ్యతిరేక వర్గం ఆ పేర్లను పూర్తిగా వ్యతిరేకిస్తూ వస్తున్న నేపథ్యం అందరికి తెలిసిందే. టిడిపి పార్టీ నియమ నిబంధనలను అనుసరించి కొత్తవారికి అవకా శం ఉంటుందని భావించారు. అలా కాకుండా ఎమ్మెల్యే ప్రతిపాదించిన మండలానికి ఒక్కో పేరు రావడం తమ్ముళ్లకు మింగుడుపడడం లేదని చర్చించుకుంటున్నారు. ఏకపక్ష నిర్ణయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య కు పలువురు ప్రత్యక్షంగా పరోక్షంగా ఫిర్యాదులు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మీద విమర్శలు ఆరోపణలు గుప్పిం చారు. అయితే అధిష్టానం వాటినన్నిటిని పక్కన పెట్టిందని ప్రచారంలో ఉంది. ఎమ్మెల్యే సూచించిన అభ్యర్థుల పేర్లే అధిష్టానం మండలాల్లోని పార్టీ కార్యకర్తలకు పంపి వారి ఆమోదం కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు శుక్రవారం టిడిపి అధిష్టానం నుండి విడుదలైన అధికారిక మెసేజ్‌లో ప్రతి మండలానికి ఒకరిని మాత్రమే అధ్యక్షులుగా ప్రతిపాదిస్తున్నట్లు మేసేజ్ లో పేర్కొన్నారు. అభ్యర్థిని అంగీకరిస్తున్నారా లేక వ్యతిరేకిస్తున్నారా అని ఓటింగ్ జాబితా సేకరించింది. గతంలో నియోజకవర్గానికి 9 మంది పరిశీలకులను నియమించి మండ లాల వారీగా వారి ద్వారా సమావేశాలు నిర్వహించి, స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. ఆ తరువాత కమిటీ ప్రతిపాదించిన కొన్ని పేర్లను అధిష్టానానికి పంపడం తెలిసిందే. అయితే ఆ జాబితాను పక్కనబెట్టి, ఎమ్మెల్యే థామస్ స్వయంగా ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క పేరును మాత్రమే అధిష్టానానికి ఫైనల్‌గా పంపినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆ పేర్లు, ఇప్పుడు అధికారికంగా ఆమోదం కోసం అధిష్టానం పంపిన పేర్లు ఒకటే కావడం గమనార్హం. మండలాల వారీగా చూస్తే జీడి నెల్లూరు కు స్వామిదాస్, కార్వేనగరం నుంచి చెంగల్రాయ యాదవ్, పాలసముద్రం కు శివయ్య నాయుడు, వెదురుకుప్పంకు మోహన్ మురళి, పెనుమూరు కు రుద్రయ్య నాయుడు, ఎస్.ఆర్.పురంకు జయశంకర్ నాయుడు లను అధ్యక్షుల నియామకాలకు పేర్లు అధికారికంగా టిడిపి కార్యకర్తలకు పంపిన లింక్‌ల ద్వారా అందు బాటులోకి వచ్చాయి. లింక్‌ను ఓపెన్ చేస్తే, అంగీకరిస్తున్నాను లేదా వ్యతిరేకితున్నాను అనే ఆప్షన్లు ప్రత్యక్షమవుతున్నాయి. ఈ విధంగా పార్టీ అధిష్టానం నేరుగా కార్యకర్తల నుంచి అభిప్రాయాన్ని సేకరిస్తోంది. అధిష్టానం ప్రతిపాదించిన అభ్యర్థిని ఎక్కువమంది అంగీక రిస్తే అతనే మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితులవుతారు. అలా కాకుండా ఎక్కువ మంది వ్యతిరేకిస్తే, అధిష్టానం మరో పేరుతో మండల కార్యకర్తలు నుంచి అభిప్రాయాలను సేకరించే అవకాశం ఉంది. పార్టీ అధిష్టానం మండల అధ్యక్ష పదవులకు పేర్లను ప్రతిపాదించడంతో ఒక వర్గం అనుకూలంగా కార్యకర్తలతో ఓటింగ్ వేయించ దం లో నిమగ్నమై ఉండగా మరొక వర్గం వ్యతిరేకంగా ఓటింగ్ వేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ కోసం మండలాల్లో సుదీర్ఘ కాలం పని చేసిన వారిని విస్మరించి కొత్తగా వైసిపి నుంచి వచ్చిన వారికి మండల కమిటీలో పేర్లు రావడాన్ని పలువురు వ్యతిరేకిస్తున్నారు. అదే అంశం పై మంగళవారం ఫిర్యాదు లు చేసినట్లు టిడిపి నాయకులు చెప్పారు. ఏది ఏమైనా జీడి నెల్లూరు టిడిపి క్యాడర్ అభిప్రాయాల్ని అధిష్టానం పరిగణంలోకి తీసుకుని చర్యలు తీసుకోకపోతే నష్టం వాటిల్లే పరిస్థితులు వుంటాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఆరోగ్యకరమైన దేశం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి) బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. బాలామృతం, బాలామృతం ప్లస్ వంటి పథకాలతో అనీమియా తగ్గి, హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతోం దన్నారు. ప్రోటీన్ లోపం వల్ల చిన్నారుల్లో వ్యాధులు వస్తున్నాయని, అధికంగా ప్యాకేజ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఊబకాయం, డయాబెటీస్ వంటి సమస్యలు వస్తున్నాయని తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. సమతుల్య ఆహారం, వ్యాయామం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ బేబీస్ తల్లులకు బహుమతులు అందజేసి, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ వసంత బాయితో కలిసి తల్లులకు పౌష్టికాహార ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. శాంతాకుమారి, డీఈఓ కేవీఎన్ కుమార్, టాటా ట్రస్ట్, విజయ వాహిని ట్రస్ట్, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) జిల్లా పర్యాటక అధికారి నరేంద్ర కుమార్ లతో జిల్లా పర్యాటక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. జిల్లా పర్యాటకపరంగా అభివృద్ధి చేయడానికి అనేక ప్రాంతాలు ఉన్నాయని వీటిని గుర్తించి ఆ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఇందులో భాగంగా కైగల్ జలపాతం, పులి గుండు కంగుంది, మొగిలి దేవాలయాలలో తీసుకో వాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ఐరాల బుగ్గమడుగు జలపాతం అభివృద్ధికి తీసుకో వాల్సిన చర్యల ను జిల్లా అటవీ శాఖ అధికారి సుబ్బరాజాతో చర్చించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన బెల్జియం కాన్సుల్ జనరల్

విశాలాంధ్ర–సత్యవేడు/వరదయ్యపాలెం: బెల్జియన్ పారిశ్రామిక ప్రయోజనాల చర్చల నిమిత్తం ముంబైలోని బెల్జియం కాన్సుల్ జనరల్ ఫ్రాంక్ గీర్కెన్స్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయ నకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ఇక్కడ పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి వివరిం చారు. పర్యటనలో భాగంగా ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీసిటీ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, విదేశీ పెట్టుబడిదారులకు ఇది అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాఖ్యానించారు. వెర్మీరెన్ సంస్థ అధునాతన వీల్‌చైర్లు తయారు చేయడం ద్వారా బెల్జియం పరిశ్రమలకు శ్రీసిటీలో పునాది వేసిందని ప్రశంసించారు. వెర్మీరెన్ సంస్థకు శ్రీసిటీ మద్దతును అభినందిస్తూ, మరిన్ని బెల్జియన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పునరావాస పరికరాల తయారీ సంస్థ వెర్మీరెన్ పరిశ్రమ శ్రీసిటీలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, గ్లోబల్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలనే శ్రీసిటీ నిబద్ధతను కాన్సుల్ జనరల్ సందర్శన ప్రతిబింబిస్తుందని తెలిపారు. అనంతరం వెర్మీరెన్ కంపెనీని ఫ్రాంక్ గీర్కెన్స్ సందర్శించి, అక్కడ ఉత్పత్తులు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలిం చారు. ఆయనతో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషనర్ జయంత్ నడిగర్, వెర్మీరెన్ మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీసిటీ ప్లాంట్) సయ్యద్ రియాజ్ ఖాద్రీ పాల్గొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తు దిశగా శ్రీసిటీ మరింత ముందడుగు వేస్తోందని చెప్పడానికి ఈ పర్యటన అద్దం పడుతోంది.

జిల్లా కలెక్టర్ కృషి స్ఫూర్తిదాయకం

– దేవర మనోహర్

విశాలాంధ్ర – చంద్రగిరి: తిరుపతి జిల్లా అభివృద్ధి దిశగా కృషి చేస్తూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడంలో ముందుండి పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ గారు ప్రతిష్ఠా త్మక స్కోచ్ అవార్డు అందుకోవడం జిల్లాకు స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ వెంకటేశ్వర్‌ను దుశాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత ఊరైన నారావారిపల్లెతో పాటు ఎ.రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, కేవలం కొద్ది కాలంలోనే 1600 ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిపాలనా నైపుణ్యాన్ని చాటారని ఆయన పేర్కొన్నారు. అధికారులను సమర్థవంతంగా నడిపిస్తూ, నూతన సాంకేతికతను వినియోగించి, ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను పరిష్కరించడంలో

కలెక్టర్ వెంకటేశ్వర్ పాత్ర ప్రశంసనీయమని తెలిపారు. ఇక ఏళ్ల తరబడి పరిష్కారం లభించని శెట్టిపల్లి భూముల వివాదానికి శాశ్వత పరిష్కా రం చూపడం, పలు అభివృద్ధి ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేయించడం, గ్రామీణాభి వృద్ధి పథకాలకు గణనీయమైన ప్రోత్సాహం ఇవ్వడం వంటి కార్యక్రమాలతో తిరుపతి జిల్లా పరిపాలనలో కొత్త చరిత్ర సృష్టించారని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజల సమస్యలకు న్యాయం చేయడంలో ముందు వరుసలో ఉండే కలెక్టర్ వెంకటేశ్వర్ స్కోచ్ అవార్డు అందుకోవడం తిరుపతి ప్రజలకు గౌరవకారణం. హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని దేవర మనోహర్ పేర్కొన్నారు.

మేయర్ల జాతీయ శిఖరాగ్ర సమావేశానికి..

తిరుపతి మేయర్‌కి ఆహ్వానం

విశాలాంధ్ర –తిరుపతి : 15,16 అహ్మదాబాద్ లో జరగనున్న జాతీయ సమావేశంలో పాల్గొననున్న నగర మేయర్ డాక్టర్ శిరీష, అహ్మదాబాద్ జరగనున్న జాతీయ మేయర్ల శిఖరాగ్ర సమావేశానికి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ను అహ్మదాబాద్ నగరపాలక సంస్థ ఆహ్వానించింది.

ప్రకటన

శాఖమూరి చెంచు వెంకట శ్రీకాంత్, తండ్రి: శాఖమూరి చెంచు వెంకట సుబ్రమణ్యం నాయుడు, నివాసం: 8/331–A, సంత మైదానం, తహశీల్దార్ ఆఫీస్ ఎదురుగా శ్రీకాళహస్తి, జి.యస్.టి. సెంటర్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్–517644.
మా యొక్క ద్వితీయ కుమారుడు (మైనరు) **శాఖమూరి చెంచు వెంకట మోక్షిత్ కృష్ణ** ఇప్పటి వరకు **యస్.సి.వి. మోక్షిత్ కృష్ణ** గా పిలువబడుచు ఉన్నాడు. నేటినుండి అనగా **ది.15-10-2025 తేదీ** నుండి తన యొక్క పూర్తి పేరు అయినటు వంటి **శాఖమూరి చెంచు వెంకట మోక్షిత్ కృష్ణ** గా పిలువబడెనని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు:
శాఖమూరి చెంచు వెంకట శ్రీకాంత్
ఫోన్: 9951606666
ప్రదేశం: శ్రీకాళహస్తి, తేది: 15-10-2025

ప్రకటన

శాఖమూరి చెంచు వెంకట శ్రీకాంత్, తండ్రి: శాఖమూరి చెంచు వెంకట సుబ్రమణ్యం నాయుడు, నివాసం: 8/331–A, సంత మైదానం, తహశీల్దార్ ఆఫీస్ ఎదురుగా శ్రీకాళహస్తి, జి.యస్.టి. సెంటర్, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్–517644.
మా యొక్క ప్రథమ కుమారుడు (మైనరు) **శాఖమూరి చెంచు వెంకట మోక్షజ్ఞ** ఇప్పటి వరకు **యస్.సి.వి. మోక్షజ్ఞ** గా పిలువబడుచు ఉన్నాడు. నేటినుండి అనగా **ది.15-10-2025 తేదీ** నుండి తన యొక్క పూర్తి పేరు అయినటు వంటి **శాఖమూరి చెంచు వెంకట మోక్షజ్ఞ** గా పిలువబడెనని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు:
శాఖమూరి చెంచు వెంకట శ్రీకాంత్
ఫోన్: 9951606666
ప్రదేశం: శ్రీకాళహస్తి, తేది: 15-10-2025

ఎంబీఏ ఫలితాల్లో స్కిమ్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి వద్ద గల స్కిమ్స్ కళాశాలలో ఎంబీఏ మూడవ సెమిస్ట రులో 97శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిటనట్లు కరస్పాండెంటు మిద్దెలహరి తెలిపారు. ఈ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయన్నారు. ఇందులో పెర్ణేటి జయలక్ష్మి 8.10 జీపీఏతో ప్రథమ స్థానం.... కవనూరు చందన 8.08 జీపీఏతో ద్వితీయ స్థానం... నైనారు ఇందుమతి 7.98 జీపీఏతో తృతీయ స్థానంలో నిలిచారు. ఫలితాలు విడుదల సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ... ఫిబ్రవరిలో జరిగిన ఎంబీఏ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఘన విజయానికి కారకులైన అధ్యాపక బృందం, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జాతీయ ఎన్నికల సంఘం తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు ఆదేశాలతో శ్రీకాళహస్తి మండలం వాంపల్లిలో మంగళవారం ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన భూమిక పోషిస్తుంది అని ఇంతటి స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగినటువంటి సంస్థలే ఓట్ల అవకతవకులకు పాల్పడుతుంటే భారతదేశంలో ప్రజాస్వామ్యం అభాసు పాలవుతుంది అని రాబోవు రోజుల్లో ఇటువంటి అవకతవకలు జరగకుండా ప్రజల్లో చైతన్యం నింపడం కొరకు కాంగ్రెస్ పార్టీ మరింత తీవ్ర స్థాయిలో ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకువెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే థామస్‌కు పుష్పగుచ్ఛం అందించిన సీఐ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వ విప్ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం.థామస్‌కు ఎక్సైజ్ సీఐ కార్యాల యంకి రావడంతో సీఐ శిరీష దేవి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ వెంట ఎస్సై సిబ్బంది టిడిపి నాయకులు చెంగ్రాయుల యాదవ్ హేమంత్ రెడ్డి మోహన్ మురళి బీగాల రమేష్ ఉన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని ప్రసిద్ధి చెందిన బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. మండ లంలోని వివిధ గ్రామాల నుండి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళ వారం ఎంపీడీవో బాలాజీ సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. 38 మంది పిల్లలకు 29 మంది హాజరయ్యారు. మధ్యా హ్న భోజనం నాణ్యత గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు అరుణ కుమారి, ఉపాధ్యాయులు ప్రియాంక,పంచాయతీ కార్యదర్శి లత పాల్గొన్నారు. వర్షాలకు వర్షం నీరు లోతట్టు ప్రాంతం లోకి పాఠశాలలోకి రావడం గురించి, పాఠశాల ఆవరణలో చేపట్టవలసిన పారిశుద్ధ్య నిర్వహణ గురించి పంచాయతీ కార్యదర్శి లతకు ఆదేశాలు జారీ చేశారు.

మామిడి రైతులకు రూ.8 ఇవ్వని గుజ్జు ఫ్యాక్టరీల లైసెన్సులు రద్దుచేయండి

ఆక్రందన సభకు ఆటంకాలు సృష్టిస్తే గుణపాఠం తప్పదు : రైతు సంఘం నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు: బంగారుపాలెంలో బుధవారం జరిగే మామిడి రైతుల ఆక్రందన సభకు వేలాదిగా రైతుల పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. జనార్దన్ సి. మునీశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.సురేంద్ర లు పిలుపుని చ్చారు. మంగళవారం బంగారుపాలెం లో వారు మీడియాతో మాట్లాడుతూ మామిడి మామిడి రైతుల ఆక్రందన సభ నేపథ్యంలో ఒకరోజు ముందు ప్రభుత్వ సబ్సిడీ నాలుగు రూపాయలు చొప్పున 147 కోట్లు విడుదల చేయడం హర్షదాయకమన్నారు. అయితే ప్రభుత్వ ప్రకటన మేరకురూ 12 ఒకేసారి జమ చేసి ఉంటే రైతులు సబబుగా వుండేదని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ గుజ్జు యజమానులతో సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో తొలుత రూ 8 చొప్పునరూ 370 కోట్లు వారి నుండి రైతుల అకౌంట్లో వేసి ఉంటే, రైతులకు బిల్లులు మంజూరులో పూర్తి భరోసా వచ్చేదని పేర్కొన్నారు. నేటికీ ప్రభుత్వ నిర్ణయం అమలు చేసేందుకు గుజ్జు యజమానులు ముందుకు రాని నేపథ్యంలో ప్రభుత్వం వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, మాట వినని ఫ్యాక్టరీల లైసెన్సులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బుధవారం జరిగే ఆక్రందన సభ రూ 8 రాబట్టే దానిపైనే కేంద్రీకరిస్తామని, ప్రభుత్వ మాట వినని గుజ్జు యజమానులు, ర్యాంపు నిర్వాహకుల పైన ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతు ఉద్యమానికి మద్దతు పలకాలని పేర్కొన్నారు. ఆక్రందన సభకు ఆటంకాలు సృష్టిస్తే రైతు వ్యతిరేకులుగా ముద్రపడడం ఖాయమని, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో, మామిడిరైతు సంఘ, నేతలు, కె.మునిర త్నం నాయుడు, బి. శ్రీనివాస్, సంజీవరెడ్డి,బి. మురళి, మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు, మాట్లాడు తూ సిపిఎం నుండి మామిడి రైతుల ఆక్రందన సభకుపూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

వెంకటగిరిలో సిహెచ్ హాస్పిటల్‌లో డయాసిస్ కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - వెంకటగిరి : కిడ్నీ వ్యాధిగ్రస్తులు దూరప్రాంతాలకు వెళ్లకుండా వెంకటగిరి పట్టణములోని హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్ తొందర్లోనే ఏర్పాటు అవుతుంని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కార్యాలయంలో తెలియజేశారు. ఇక్కడ డయాలసిస్ లేకపోవడంతో అనేక మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు నెల్లూరు, తిరుపతి నగరాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పుడున్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా రూపొంది స్తామని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను కూటమి ప్రభుత్వం ఆధునిక సదుపాయాలు కల్పిస్తుందని గుండె పోటు వచ్చిన వారికి 40 వేల రూపాయల ఇంజక్షన్ అందుబాటులో ఉన్నదని ఆసుపత్రిలో ప్రతి విభాగంలో డాక్టర్లు అందుబాటులో ఉన్నారని మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని మంచి మందులు ఇవ్వడమే కాకుండా రక్త పరీక్షలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, పొనుగోటి విశ్వనాథం పట్టణ అధ్యక్షులు వారు సత్యనారాయణ, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు,పట్టణకమిటీ నాయకులు,మండలనాయకులుతదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త తేజ నాయుడుని పరామర్శించిన బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-రేణిగుంట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త తేజ నాయుడును బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కిరణ్, చినబాబు, జయ పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై గళ మెత్తిన మహిళా లోకం

విశాలాంధ్ర - వెంకటగిరి : మాజీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనలతో కల్తీ మద్యంపై నియోజకవర్గ మహిళల నిరసన వెంకటగిరి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కార్యాలయం ఎదుట బైఠా యించిన మహిళలు కల్తీ మద్యం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు, ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందిం చిన నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు రామ తులసి, మహిళా నేతలుమాజీ సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి సూచనలతో తరలివచ్చిన మహిళలోకం తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో సోమవారం నియోజ కవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనతో మహిళలు కల్తీ మద్యంపై నిరసన ర్యా లీ నిర్వహించారు. వెంకటగిరిఎక్సైజ్ కార్యాలయం ఎదుట మహిళలు బైటాయించి కల్తీ మద్యం అరికట్టాలని నినాదాలు చేశారు. నాసిరకం మద్యం బాటళ్లను ను పగల కొట్టారు. కల్తీ మద్యం, బెల్టు షాపులను అరికట్టాలని ఎక్సైజ్ సిఐకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైయస్సా ర్సీపి రాష్ట్రకార్య దర్శి, వెంకటగిరి సత్యవేడు నియోజకవర్గాల అబ్జర్వర్ కోడూరు కల్పలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో కల్తీ మద్యం కారణంగా 400 మందికిపైగా ప్రాణాలు కోల్పో యారని విమర్శించారు. సీఎం చంద్రబాబు ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పడం కల్తీ మద్యం కుటీర పరిశ్రమల లాగా స్థాపించ డమా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం కారణంగా గ్రామాల్లో ఆడపడు చులు పుస్తెలు ఎప్పుడు తెగుతాయోనని ఆందోళనలో ఉన్నారన్నారు.

సమయస్ఫూర్తితో బాలుడి ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల పోలీసులు తమ సమయస్ఫూర్తి, సేవాభావం, మరియు అప్రమత్తతతో ఒక బాలుడి ప్రాణాన్ని కాపాడి మానవత్వం చాటుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పాకాల పట్టణంలోని భారతమిట్ట 7వ క్రాస్ ప్రాంతంలో నివసిస్తున్న దిలీప్ కుమార్, కుమారుడు అఖిల్ చౌదరి (15), చంద్రగిరి లో పదవ తరగతి చదువుతున్నాడు. సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో నిద్రపోకుండా మొబైల్ ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చాటింగ్ చేస్తున్నాడని గమనించిన తల్లి, అతని వద్ద నుండి మొబైల్ లాక్కొని ఇవ్వకుండా ఉంచడంతో, ఆగ్రహానికి గురైన బాలుడు చాకు తీసుకుని రూమ్‌లోకి వెళ్లి గడియ వేసుకు న్నాడు. చాకుతో గాయం చేసుకొని తరువాత కొద్దిసేపటికే, కొద్దిసేపటికే అపస్మారక స్థితికి వెళ్ళిపోయాడు. దీన్ని గుర్తించిన అతని తల్లి,దండ్రులు భయాందోళనలతో డయల్ 112 కు ఫోన్ చేశారు. సమాచారం అందు కున్న పాకాల పోలీసు సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని తలుపు బద్దలు కొట్టి బాలుడిని బయటకు తీసి 108 వాహనం ద్వారా కొత్తకోట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. చికిత్స అనంతరం బాలుడు ప్రాణాపాయం నుంచి బయటపడి ఆరో గ్యంగా తిరిగి ఇంటికి చేరాడు. సమయస్ఫూర్తితో స్పందించి బాలుడి ప్రాణాన్ని కాపాడిన పోలీస్ సిబ్బంది రమేష్, చెంగయ్యలను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

రణ గంగమ్మ దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం నక్కనపల్లి గ్రామచెరువు నిండడంతో ప్రజలు భక్తిశ్రద్ధలతో రణగంగ దేవస్థానానికి వెళ్లి పొట్టేళ్లను ఆ తల్లికి సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వర్షాభావ ప్రాంతమైన బైరెడ్డిపల్లి మండలంలో ఈసారి వర్షాలు పుష్కలంగా పడడం,హంద్రీనీవా జలాలు కూడా ఈ చెరువులతో కలవడం వలన గ్రామాలు జల కళను సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా మండల ప్రజలు గంగమ్మ తల్లికి కృతజ్ఞతతో పూజలు నిర్వహిస్తున్నారు. నక్కనపల్లి చెరువు కట్ట పైన ఉన్నటువంటి రణ గంగమ్మ దేవస్థానం వరకు భక్తులు బాణాసంచా కాల్చుకుంటూ డప్పు వాయిద్యాలతో పూజా సామాగ్రిని తీసుకొని గుడికి చేరుకున్నారు. అనంతరం గంగమ్మ తల్లి విగ్రహానికి చెరువు ప్రక్కన అభిషేకం చేసి వేదమంత్రాలతో పూజలు నిర్వహించి అనంతరం గంగమ్మ తల్లికి జల హారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని నక్కనపల్లి గ్రామ వాసి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పి.రఘునంద గుప్తా సతీసమయంగా నిర్వహించడం జరిగి నది. ఈ కార్యక్రమానికి మండలం తెలుగుదేశం అధ్యక్షులు కిషోర్ గౌడ్ తో పాటు మం డల తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి భువనచంద్ర గౌడ్ పలని తదితర మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్. ప్రభాకర్

విశాలాంధ్ర-కోట: ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. కోట మండలం విద్యానగర్ లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం శ్రీనాథ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సిహెచ్ ప్రభాకర్ హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు తీరని అన్యాయం చేసిందన్నారు.ఆటో డ్రైవర్ లకు ఇచ్చే 15 వేల రూపాయలను అందరికీ ఇవ్వకుండా రాష్ట్రంలో 20 శాతం మందికిఇచ్చి తీరని అన్యాయం చేశారన్నారు. ఫ్రీ బస్ పేరుతో ఆటో కార్మికుల జీవితం అతలాకుతలం చేశారన్నారు.అలాగేఆటో డ్రైవర్ల మీద పోలీసుల దాడులు,ఆర్టీవో దాడులు ఎక్కువైపోయాయని అన్నారు.ఆటో వర్కులందరికీ శాశ్వత నివేశన స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా ఇల్లు కట్టుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు సాయం అందచేయాలన్నారు. లేనిపక్షంలో ఆటో డ్రైవర్ల అందరూ కలుపుకొని పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వంపై నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏఐటి యుసి నియోజకవర్గ కార్యదర్శి కే.నారాయణ,చిల్లకూరు మండల కార్యదర్శి జి రమేష్, ఆటోయూనియన్ నాయకులు భాస్కర్‌శెట్టి,రాజు,గిరి,ముని,పెంచలయ్య పాల్గొన్నారు.

ఆంధ్ర నుంచి ఆఫ్రికా వరకు లిక్కర్ మాఫియా చేసింది వైసీపీనే

- వైయస్ఆర్‌సీపీపై మండిపడ్డ ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆంధ్ర రాష్ట్రం నుండి ఆఫ్రికా దేశం వరకు లిక్కర్ మాఫియా చేసింది వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరులు నారాయణస్వామి అని రాష్ట్ర విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పేర్కొన్నారు. మంగళవారం కార్వేటినగరం ఎక్సైజ్ సీఐ కార్యాలయ ఆవరణము నందు పత్రిక విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సొమ్మును 3500 కోట్లు దగ్గర్లో వైసిపి నాయకులు సంపాదించుకున్నారని ఈ లిక్కర్ మాఫియా కేసులో చాలామంది ఇప్పటికే రిమాండ్కు వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. నారాయణ స్వామి కృపాలక్ష్మి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సిట్ అధికారులు మి ఇంటికి వస్తే నాకు ఏమి తెలియదని చెప్పలేదా, కృపాలక్ష్మి కాణిపాకం వచ్చి లిక్కర్ స్కామ్ లో నాకు ఒకరూపాయి కూడా తీసుకోలేదని సత్యం చేయగలవా!అన్ని కృపాలక్ష్మి కి సవాల్ విసిరారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు అవినీతికి దూరంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలకు మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయంలో గ్రావెల్లోనూ ఇసుకలోను రాత్రులు ఎర్రచందనం స్మగ్లింగ్లు చేసి అవినీతికి పాల్పడ్డార న్నారు. మీరు చేసే ఈ వీధి నాటకాలు ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో తిరుమల టికెట్లు అమ్ముకొని జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, లోకనాథం రెడ్డి, రుద్రయ్య నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, నాయకులు రవి యాదవ్,బిగల రమేష్, ఎమ్మెల్యే సోదరులు వి రాజా,డ్యామ్ ఛైర్మన్ అన్నామలై, రామచంద్రారాజు, సురేష్ వర్మ,పొద్దుటూరు రాజా, దాసరి గణేష్, రాధాకృష్ణ యాదవ్, మురళీమోహన్, ఎం మురళి, కృష్ణమరాజు,తిరుమల నాద్, ఢిల్లీ బాబు రెడ్డి, పరాం దాం, ప్రకాష్,ప్రసాద్, అమ్ములు, రక్కుబాబు,రవికుమార్, జగన్నా థం,సోమశేఖర్ యాదవ్, సోము, తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణం లోని రాజా వీధిలో వెలసిన శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో ప్రతి మంగళ వారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా నిర్వాహ కులు ముని మోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా సంకర ఆదినారాయణ-సుజాత , సాయి అన్వేష్-శ్రావణి సాయిఆద్య ,కుమార్తెలు వైష్ణవి, లహరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు

- గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - గూడూరు: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వల్ల నిత్యం ఉప యోగించే నిత్యవసర సరుకులు, మందులు గృహనిర్మాణ మెటీరియల్స్ ధరలు తగ్గాయని వీటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా ధరలు తగ్గిన గృహ నిర్మాణ వస్తువులతో ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేశారు .కమిషనర్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై గత నెల రోజులుగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు . గృహ నిర్మాణ వస్తు వులతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని గృహ నిర్మాణానికి వాడే అనేక వస్తువులు ధరలు తగ్గాయని ప్రజలు కొనుగోలు చేసేటప్పుడు పాత ధరలు కొత్త ధరలు చూసి కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు నిత్యం వినియోగించే అనేక మందులు నిత్యవసర సరుకులు ధరలు కూడా తగ్గాయని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తప్పిపోయిన బాలురను వారి తల్లిదండ్రులకు అప్పగించిన పాకాల పోలీసులు

విశాలాంధ్ర - పాకాల : తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుండి పారిపోయి వచ్చిన ఇద్దరు బాలురను పాకాల పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు .ఈ ఘటనకు సంబంధించి పాకాల పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. సత్య సాయి జిల్లా చెన్నై కొత్తపల్లి మండలం మేడాపురం గ్రామానికి చెందిన మోహన్ రాజు కుమారుడు వరుణ్ (12) , సురేంద్ర కుమారుడు తరుణ్ (11) లు ఇరువురు ఈనెల 11వ తేదీ ఉదయం 9 గంటలకు తల్లి,దండ్రులకు చెప్పకుండా ఇంటి నుండి వచ్చేశారు .తిరిగి ఇంటికి వెళ్ళక పోవడంతో వారి తల్లిదండ్రులు చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికి ప్రయోజనం లేకపోవడంతో చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మంగళవారం పాకాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో వీరిరువురు అనుమానాస్పదంగా తిరుగుతుండగా రైల్వే పోలీసు లు గుర్తించి పాకాల పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. దీంతో పాకాల పోలీసులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని బాలురను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి విచారించి వారి అడ్రస్ ను తెలుసుకొన్నారు. చెన్నై కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. వారి సాయంతో పాకాల పోలీస్ స్టేషన్ కు చేరుకున్న బాలుర తల్లిదండ్రులకు వారిరువురిని క్షేమంగా అప్పగించారు. ఈ ఘటనను తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పాకాల పోలీసులను అభినందించారు.

టపాకాయల అమ్మకాలకు అనుమతులు తప్పని సరి

వ్యాపారులు, అధికారులతో ఆర్డీఓ సమావేశం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :ప్రభుత్వ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది నుంచి అనుమతులు తీసుకోకుండా టపాకాయలు అమ్మవద్దని, అలా అక్రమంగా అమ్మినట్లయితే తప్పకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ సూచించారు. మంగళవారం సాయంత్రం తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో టపాకాయల వ్యాపారులు, తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ శబ్దాలు వచ్చే టపాకాయలపై నిషేధం వున్నందున అలాంటివి అమ్మరాదన్నారు. అలాగే నివాసగృహాల మధ్యన, జన సందడి అధికంగా వుండే ప్రాంతాల్లో టపాకాయల విక్రయాలు చేపట్టవద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గ్రామాలకు దూరంగా టపాకాయల విక్రయాలు చేపట్టాలని సూచించారు. జీఎస్టీ, సేల్స్ టాక్స్ విషయాల్లో నిబంధనలను తప్పక పాటించాలని ఆదేశించారు. మండల తహశీల్దార్లు దీపావళి పర్వదినానికి ముందు వారం రోజులు నుంచే టపాకాయల దుకాణాలపై తనిఖీలు చేపట్టి నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం టపాకాయల వ్యాపారులు నుంచి వినియోగదారులకు ఏలాంటి సమస్య లేకుండా విక్రయాలు సాగించాలన్నారు. టపాకాయల దుకాణాల వద్ద అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలను అదుపుచేసేందుకు అవసరమైన ఫైర్ ఎక్విప్‌మెంట్ లను అందుబాటులో పెట్టుకోవాల న్నారు. పొగత్రాగే వ్యక్తులను టపాకాయల దుకాణాలకు దూరంగా పెట్టాలని, జాగ్రత్తలు పాటిస్తూ అమ్మకాలు చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు దుకాణ యజమానులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎవ్వరికీ ఏలాంటి ఇబ్బంది లేకుండా టపాకాయల విక్రయాలను చేపడతామని హామీ ఇచ్చారు.

జిల్లా జర్నలిస్ట్ క్రికెట్ టీంకు కలెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి : అనంతపురం అంతర్జాతీయ ఆర్డిటి స్టేడియం వేదికగా అక్టోబర్ 5, 6,7, 8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జేశాప్)ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ -2025 టోర్నీలో తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలిచిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అభినందనలు తెలియజేశారు. మంగళ వారం జిల్లా క్రికెట్ జట్టు కలెక్టరేట్ లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఛాంపియన్స్ గా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా జట్టుకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కోశాధికారి నరేష్ రెడ్డి, కెప్టెన్ పులుగూరు శ్రీనివాసులు, క్రీడాకారులు కామేశ్వరయ్య, చిన్నబాబు, వెంకటేష్, మనోహర్, జగదీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, ప్రతాప్, నరేష్, మదిఅలగన్, మునిశేఖర్, సతీష్, శ్రీనివాసులు, సాయి తదితరులు ఉన్నారు.

ఖాజా బాబా దర్గా యందు గ్యార్మీ పండుగ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం నక్కనపల్లి గ్రామకేంద్రంలో ఉన్నటువంటి హజరత్ ఖాజా బాబా దర్గా నందు గ్యార్మి పండుగను మంగళవారం అత్యంత వైభ వంగా జరిపించడం జరిగినది. ముస్లింలు ఐక్యతతో ప్రతి సంవత్సరం ఈ పండుగను జరిపి పేదలకు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తున్నటువంటి రివాజు. భక్తులు ఈ దర్గా వద్దకు వచ్చి ముక్కులు మొక్కుకుంటారు మొక్కులు తీరిన అనంతరం ఉర్సు సమయంలో ఖాజా గరీబున్నావాజ్ వారి పేరు మీద పచ్చజెండాలను ఎక్కించి తమ మొక్కులను తీర్చుకుంటారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొని భాగస్వామ్యం వహిస్తారని దర్గా కమిటీ సభ్యులు తెలియజేశారు.

భవన నిర్మాణ వస్తువుల జీఎస్టీపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - పెద్దపంజాణి :సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం పెద్దపంజాణి మండల కేంద్రములో ఎంపీటీసీలు, ఎంపీడీవో సిబ్బందితో పాటు జీఎస్టీ సిబ్బంది నిర్వహించిన భవనాలు గృహ దెవలపర్లు స్టీల్, సిమెంట్ ఇటుకలు, విద్యుత్ వస్తువులు మరియు హార్డ్‌వేర్ వస్తువుల వంటి నిర్మాణ సామగ్రిపై ప్రదర్శన మరియు అవగాహన ప్రచారాలు ప్రోగ్రామ్ లో పాల్గొనిన పెద్దపంజాణి ఎంపీడీఓ కె. ఎన్. బాలాజీ, కమర్షియల్ టాక్స్ అధికారులు హేమంత్ కుమార్, రవీంద్ర, సుబ్రహ్మణ్యం, ఎం.ఆర్.ఇ. జి ఎస్ ఏపీఓ మురుగేష్, వెలుగు ఏపీఎం నీరజ, పంచాయతీ కార్యదర్శులు సుకుమార్, లత పాల్గొన్నారు.

పంచాయతీలలో ఆదాయ వనరులపై శిక్షణ

విశాలాంధ్ర -ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలి మండల పరిషత్ కార్యాలయం ఆవరణములో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ,ఎం. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పంచాయ తీలలో సొంత ఆదాయ వనరులపై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం జరిగినది. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గడ్డం అరుణారెడ్డి పాల్గొన్నారు. మండల అభివృద్ధి అధికారి, ఎం, నారాయణరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ వనరులైన ఇంటి పన్నులు పన్నే తరుములు తదితర వసూళ్ల విషయాలపై వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

16న ఉద్యోగ మేళా

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, లక్ష సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ గురువారం ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఉద్యోగ మే ళాలో టెక్ మహేంద్ర, పైసా బజార్, కాల్మన్, బీపీవో కన్సర్జెన్స్, టాటా ఎలక్ట్రానిక్స్ తదితర కంపెనీల్లో ఉద్యోగా కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు తమ వెంటన ఆధార్ జెరాక్స్, అకాడమిక్ సర్టిఫికెట్స్, బయోడేటాను తీసుకురావాలన్నారు. మరన్ని వివరాలకు 97036 83455. 6300471661, 9494801211 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

షాదీ ఖానా చైర్మన్‌కు మైనార్టీ నేతల సన్మానం

విశాలాంధ్ర - రామకుప్పం : నియోజకవర్గ మైనారిటీ సీనియర్ నాయకులు సర్దార్ బాషా కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు షాదీ మహల్ చైర్మన్ గా నియమించడంతో మండల మైనారిటీ నాయకులు ఆదిల్ బాషా ఆధ్వర్యంలో చాంద్ బాషా, నిసార్, తదితరులు షాదీ ఖానా చైర్మన్ తో పాటు డైరెక్టర్ లుగా నియమితులైన అబ్దుల్ గఫార్ సాబ్, ఫారూఖ్ సాబ్, ముఖద్దర్ సాబ్ , మరియు మహిళా నేత షహనాజ్ తదితరాలకు పూలమాలవేసి దుశ్శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం కష్టపడిన పనిచేసిన వారిని ఖచ్చితంగా గుర్తించి సమున్నత స్థానం కల్పించడం తో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిధిలోని మైనారి టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు అదే విధంగా మండల కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ లోని షాదీ ఖానా నిరుపయోగంగా ఉందని మండల పరిధిలోని మైనారిటీలు ముఖ్యంగా ఆడబిడ్డల తల్లితండ్రులు ఇతర ప్రాంతాలకు వెళ్లి విహాహలు చేయాల్సిరావడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని దీని మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా తనవంతు సహకారం అందిం చాలని కోరారు కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా ముప్పాళ్ల జన్మదిన వేడుకలు

పేద మహిళలకు చీరలు పంపిణి,అన్నదానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట లో చెంగాళమ్మ ఆలయం మాజీ చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర రెడ్డి జన్మదిన సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలు ,అభిమానులు అంతాకలిసి సేవ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భముగా ముందుగా సూళ్లూరు నాగరాజపురం లోని ఎస్ టి కాలనీ లో మహిళలకు చీరలు పంపిణి చేశారు, టిడిపి అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిట్ల సుబ్రహ్మణ్యం చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు , అనంతరం బస్టాండ్ సెంటర్లో కూడా ఆకుతోట రమేష్ ,తిరుమూరు సుధాకర్ రెడ్డి చేతులు మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ కార్యక్రమాలలో కొమరంజేరి శ్రీధర్,కట్టబోయిన వెంకటేష్ యాదవ్, ఆలీబాయి,కొండల్ రావు తో పాటు కౌన్సిలర్ చెంగమ్మ,వెంకటస్వామి గౌతమ్,గోపి,ప్రసాద్ శెట్టి ,గిరి చంద్ర ,సుధా,మోదుగుల కృష్ణ, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపట్ల తప్పుగా మాట్లాడాను: దినేష్

విశాలాంధ్ర - పూతలపట్టు: ఆదివారం పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ లో జరిగిన యాక్సిడెంట్ లో నేను మద్య మద్యంలో ఉండగా పోలీసులు నన్ను డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీస్ స్టేషన్ తీసుకెళ్లాను అక్కడనుండి దొర బాబు చౌదరి, యువరాజు నాయుడు ,గణపతి నాయుడు ,లకు ఫోన్ ద్వారా మరియు మెసేజ్ ద్వారా సంప్రదించగా వాళ్ళు నాకు రెస్పాండ్ కాలేదు అందువలన మద్యం మత్తులో ఉన్న నేను వాళ్లను పోలీసులను తెలుగుదేశం పార్టీని అవమానించేలాగా మాట్లాడాను. దీనికి సంబంధించి సోమవారం పోలీసులతో మరియు మా నాయకులతో మాట్లాడి మొత్తం క్లియర్ చేసుకున్నాను. ఈరోజు సోషల్ మీడియాలో వైరల్ అయి నా మీద మరో కేసు బనాయించాలని తెలిసింది దాంతో మీడి యా ముందుకు వచ్చి జరిగిన విషయం తెలియజేస్తున్నాను తనవల్ల పార్టీకి గాని నాయకులకు గాని ఎలాంటి ఇబ్బంది రాకూడదని కోరుకుంటూ అందరూ నన్ను క్షమించాలని కోరుకుంటున్నాను.

ముత్యాలమ్మ ఆలయ ధర్మకర్తల మండలికి సభ్యులకు సన్మానం

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పాలకమండలి ధర్మకర్తలకు మంగళవారం ఓడూరు కీరవాణి ఆధ్వర్యంలో కలసి ఘనంగా శాలువాలతో , పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కీరవాణి మాట్లాడుతూ అన్నం మునిశేఖర్ గౌడ్ , మేకల కమల యాదవ్ లు ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించి మంచి పేరు పొందాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో పనిచేసే ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఎందరో సమర్థులైన నాయకులు తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారని అందరికీ సరైన సమయంలో అవకాశాలు లభిస్తాయని అన్నారు.

టీడీపీ నాయకునికి పరామర్శ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన తెలుగు యువత ఉపాధ్యక్షుడు వంకాయల సిద్దులయ్య ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది తననివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం ఆయనను టిడిపి సీనియర్ నేత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి బైరెడ్డిపల్లి బాలికల హై స్కూల్ నందు హెచ్ఎం దేశమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సావిత్రి ఆరోగ్య విద్య బోధిస్తూ బాలికలకు పోషకాహారము ,విద్య, ఆరోగ్యము, వ్యక్తిగత శుభ్రత , యొక్కప్రాముఖ్యత గురించి తెలిపారు.లింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపారు.

చంద్రబాబు, లోకేష్‌తో బొజ్జల

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఢిల్లీలోని తాజ్ మాన్‌సింగ్ హెూటల్‌లో గూగుల్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మంగళవారం ఎంవోయూ కుదుర్చుకున్నారు. వారితో పాటు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడతూ నాడు ప్రపంచపటంలో హైటెక్ సిటీతో హైదరాబాద్ పేరును మారుమ్రోగించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ప్రస్తుతం విశాఖపట్టణంలో గూగుల్ కంపెనీ రాకతో నవ్యాంధ్ర పేరు మారుమ్రోగే విధంగా చరిత్ర సృష్టిస్తున్నట్లు తెలిపారు. సీఎం ముందుచూపుతో నవ్యాంధ్రకు మహర్దశ పట్టనుందని తెలిపారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. కాగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి అభివృద్ధికి సహకరించాలని పలువురు కేంద్ర ప్రముఖులను కలిసినట్లు వివరించారు. అదే విధంగా ముక్కంటిఆలయ మాస్టర్‌ప్లాన్ , శ్రీకాళహస్తిని టూరిజం హాబ్ గా తీర్చి దిద్ది దిందెకు సీఎంతో , మంత్రి నారా లోకేష్ ,చర్చించినట్లు తెలిపారు.

కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు నూతన కార్యవర్గానికి సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకుంకు నూతన కార్యవర్గానికి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ పట్టణాధ్యక్షులు విజయ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. టౌన్‌బ్యాంకు చైర్మన్‌గా బాదర్‌బాషా, డైరెక్టర్లుగా అర్ముగం, గోవర్ధన్, రాంబాబు, అనిల్ కుమార్ తదితరులు ఎన్నికైన విషయం తెలిసిందే. వారిని కార్యాలయంలో సత్కరించారు. ఈసందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ టీడీపీ కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అందుకు నిదర్శనమే షేక్ ఖాదర్ బాషా చైర్మన్ గా నియమితలయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ ద్వారా అభిషేకం టికెట్లు

ఆధార్ కార్డు చూపితే అనుమతి

విశాలాధ్ర-శ్రీకాళహస్తి: కార్తీకమాసం సందర్భంగా రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అభిషేకం టికెట్లు ఆన్ లైన్ లో విక్రయించాలని నిర్ణయించినట్లు ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభిషేక సేవలో పాల్గొనే భక్తులు ఆలయ ఆవరణలోని కౌంటర్ లో టికెట్లు తీసుకుని వెళ్లేవారు. అయితే కార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీని తట్టుకోవడానికి వీలుగా ఆన్లైన్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీ నుంచి ఈ విధానం అమలు కానుంది. ఉదయం 5 గంటలకు, 6 గంటలకు, మధ్యాహ్నం 3:30 గంటలకు జరిగే అభిషేకాల్లో పాల్గొనే భక్తులు ఆన్లైన్లో టికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు చూపితే ఆలయంలోకి అనుమతిస్తారు. అదేవిధంగా మృత్యుంజయ స్వామికి జరిగే అభిషేకానికి కూడా ఇదే విధానాన్ని అవలబించనున్నారు.

విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: విద్యార్థులకు ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని నూతనంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడుగా ఎ న్నికైన కొప్పుల ప్రభుకుమార్ అన్నారు. ఏపీ డీఎస్సీ ద్వారా శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలో 22మంది ఉపాధ్యాయులు నియమితులయ్యారు. ఇందులో కొప్పుల ప్రభుకుమార్ మెగా డీఎస్సీలో 50వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభచూపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన భాస్కరపేట పాఠశాలలో ఉపాధ్యాయుడుగా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగాఉందన్నారు. కృషి, పట్టుదలతోనే ఉత్తమ ర్యాంకు సాధించానని తనకు వచ్చిన ఈ అవకాశం ద్వారా విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతానని ఆయన చెప్పారు.

ముగిసిన చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ కోదండరామ స్వామివారి ఆలయ పవిత్రోత్స వాలు మంగళవారం ఉదయం మహాపూ ర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా స్వామివారిని ఉదయం సుప్రభాతంతో మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు చతుష్టార్చన, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణతో పవిత్రోత్సవాలు ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు శ్రీ కోదండరామ స్వామి, శ్రీ సీతాదేవి, శ్రీ లక్ష్మణ స్వామి వార్లతో వీధి ఉత్సవం జరుగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరిండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ముని హరిబాబు, ఆలయ అర్చకులు, భక్తులు అధికారులు పాల్గొన్నారు.

తిరుపతిలో జోనింగ్ నిబంధనలు

శక్తి సామర్థ్య అధ్యయనం పై 28 న వర్క్ షాప్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతిలో జోనింగ్ నిబంధనలు - శక్తి సామర్థ్య అధ్యయనంపై ఈ నెల 28 న కచ్చపి ఆడిటోరియంలో అవగాహన సదస్సు మరియు వర్క్ షాప్ ను నిర్వహించ నున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. అమృత్ పథకం క్రింద విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం నగరంలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ సర్వే వివరాలను మంగళవారం కమిషనర్ కు వివరించారు. కాగా కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ ఎస్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ "ఎనర్జీ ఎఫిషెన్సీ కన్సిడరేషన్స్ ఇన్ జోనింగ్ రెగ్యులేషన్స్ ఎ స్టడీ ఆఫ్ తిరుపతి" అనే ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు అమృత్ సెంటర్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆధ్వర్యంలో, గృహనిర్మాణ నగర వ్యవహారాల మంత్రిత్వశాఖ నిధులతో అమృత్ కార్యక్రమం కింద కొనసాగుతుంది. ఈ అధ్యయనం ద్వారా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో జోనింగ్ నియమాలు విద్యుత్ శక్తి వినియోగంపై ఎలా ప్రభావం చూపుతున్నాయో విశ్లేషించడం, అలాగే తగిన సవరణలు, ప్రణాళికాత్మక జోక్యాల ద్వారా విద్యుత్ శక్తి వినియోగాన్ని తగ్గించే మార్గాలను గుర్తించడం లక్ష్యంగా ఉంది. ఈ ఫలితాలు భవిష్యత్తు పట్టణ ప్రణాళిక విధానాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఈ ప్రాజెక్టు ఫలితాలపై అవగాహన సదస్సు మరియు వర్క్ షాప్ అక్టోబర్ 28న కచ్చపి ఆడిటోరియం, తిరుపతిలో జరుగనుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ , విజయవాడ అడిషనల్ ప్రొఫెసర్ జనమేజయ్, డిప్యూటీ సిటీ ప్లానర్ మహబూబ్ ఖాన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మూర్తి పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ భాద్యులకు అభినందనలు

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు నీరజ-పట్టాభిరామిరెడ్డి, డైరెక్టర్ లు పెజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నేలటూరు సుప్రజ, వేముల సునీల్, మోమిడి జాకీర్ లను కలసి అభినందనలు , శుభాకాంక్షలు తెలిపిన వరగలి మాజీ సర్పంచ్ మూగ శంకరయ్య, ఓడూరు కీరవాణి, బల్లవోలు చందు, విక్రమ్, అశోక్, జోగి చిరంజీవి, కొండేటి వేణు , పల్లమాల అనీల్, బండి మురళి, లింగవరం శ్రీకాంత్ తదితరులు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేలటూరు చిరంజీవి మాట్లాడుతూ గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ని సీనియర్ నాయకులు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చిల్లకూరు పట్టాభి రెడ్డి సమర్ధవంతంగా నడిపించి రైతాంగానికి తమ తోడ్పాటు అందిస్తారుఅనడంలో ఎలాంటిసందేహంఅవసరంలేదు అని ప్రకటించారు.

జనసేన నాయకులను పట్టించుకోని టిడిపి ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి: ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి రాష్ట్రవ్యాప్తంగా జన సైనికులను టిడిపి నాయకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలి అనుకున్న అభ్యర్థులపై కక్ష సాధింపు చర్యలు చేశారని ఈ విషయం ఇటీవల శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన కోట వినీత చంద్రబాబు జరిగిన కుట్ర తో తేటతెల్లమైనదని జనసేన పార్టీ నాయకులు గూడూరు వెంకటేశ్వర్లు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు మా అధినాయకుడు పవన్ కళ్యాణ్‌పై అభిమానంతో సిద్ధాంతాలకు ఆకర్షితులై అనేకమంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు వ్యాపారస్తులు నాయకులు జనసేన పార్టీలో చేరారని అప్పటి అధికార వైఎస్ఆర్సిపి పార్టీని సమర్థవంతంగా ఎదుర్కొన్నది జనసైనికులేనని టిడిపి నాయకులు వారిని విమర్శించే సాహసం కూడా చేయలేదన అలాంటి పరిస్థితుల్లో మరల వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చేయాలని పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంతో పొత్తు పెట్టుకో ఉన్నారని కానీ టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవులు విషయంలో వారికి అనుకూలమైన వ్యక్తులకే ఇప్పిస్తున్నారని పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని జనసేన పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారని తమ అనుచరులతో జన సైనికులపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వం పార్టీ ఇన్చార్జిలను ఏకతాటిపై తీసుకుని వచ్చి ఒక నిర్ణయం తీసుకోవాలని తెలిపారు అదేవిధంగా జనసేన నాయకుల పై హత్యాయత్నానికి పాల్పడినట్లు చెబుతున్న ఆ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జనసేన పార్టీని కాపాడాలని జన సైనికులను రక్షించుకోవాలని తెలిపారు.

దినేష్ తప్పుడు ప్రచారం నమ్మొద్దు:డిఎస్పీ

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు మండలం రంగంపేట బ్రిడ్జి సమీపాన మద్యం మత్తులో అలజడి సృష్టించి ఆపై మానవతా దృక్పథంతో కాపాడబోయిన వారిపై దాడి చేసిన దినేష్ మద్యం మత్తులో అదుపుతప్పి స్కూటరునుండి కిందపడి గాయాలు అయినా సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది ఇందుకు సంబంధించిన వివరాల మేరకు మంగళవారం చిత్తూరు డిఎస్పి సాయినాథ్ అన్నారు

పంచాయతీ గదుల ఆక్రమణపై కేసులు పెట్టండి ...!

- టిడిపి నేత డాక్టర్ ఎన్ బి.సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పెనుమూరులో ఆరు పంచాయతీ గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన కలెక్టర్ కు పంపిన లేఖ లో ఒక వ్యక్తి ఆధ్వర్యంలో 18 ఏళ్లుగా గదులను ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. దీనివల్ల పంచాయతీకి రూ.50 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు.లపెనుమూరు గ్రామ పంచాయతీ వారు 2007 లో ఎంపీ నిధులతో సంత గేటులో ఆరు గదులు నిర్మించారని తెలిపారు. అయితే ఒక వ్యక్తి ఆధ్వర్యంలో కొందరు సదరు గదులను అక్రమంగా స్వాధీనంలో ఉంచుకుని పంచాయతీ ఆదాయానికి గండి కొట్టారని ఆరోపించారు. స్థానికుల ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు, జిల్లా పంచాయతీ అధికారి చొరవతో ఈ నెల 22 వ తేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే అధికారులు ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గదులలో మూడు గదులను ఒక వ్యక్తి స్వాధీనంలో ఉంచుకుని అద్దెకు ఇచ్చారని చెప్పారు. అలాగే అతను మరో మూడు గదులను పంచాయతీ నుంచి నామ మాత్రపు ధరకు తీసుకుని అధిక ధరకు అద్దెకు ఇచ్చారు. దీని వల్ల పంచాయతీకి రూ. 50 లక్షలు పైగా నష్టం వాటిల్లిందని అంచనా వేశారు.ఈ నేపథ్యంలో గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి, నష్ట పరిహారం వసూలు చేయాలని కోరారు. ఇన్నాళ్లు నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ గదుల వేలం పారదర్శకంగా నిర్వహించేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు . గతంలో బస్టాండు కాంప్లెక్స్ లోని 22 గదుల వేలంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని, కొందరు హై కోర్టులో స్టే తెచ్చారని గుర్తు చేశారు.దీనివల్ల పంచాయతీకి నెలకు మూడు లక్షలు నష్టం వస్తోందని పేర్కొన్నారు. ఆరు గదులను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి నష్ట పరిహారం వసూలు చేయాలని కోరారు.

స్వామివారి సేవలో కర్ణాటక మంత్రి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతల పట్టు నియోజకవర్గం ఐరాల మండలం.శ్రీ స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర మంత్రి శరణబసప్ప దర్శనపూర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయం నందు భారతదేశం అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పైన కోర్టు సమయంలో ఈ మధ్యకాలంలో జరిగినటువంటి దాడిని ఖండిస్తూ ఈరోజు ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యంలో విలేఖరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని ఈ దేశంలోనే దళితుల ఆత్మ గౌరవం పైన. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్యం పైన. ఈ దేశం రాజ్యాంగం పైన జరిగిన దాడిగా మేము భావిస్తున్నామని తెలియ జేశారు. ఈ దేశంలో ఈ మధ్యకాలంలో కింద స్థాయి నుండి అత్యున్నత స్థాయిలో ఉన్న దళిత దళిత ఇతర కులాల మనువాద కుల రాక్షసుకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ మధ్యకాలంలో జరిగినటువంటి హర్యానా రాష్ట్రంలో ఒక ఐపీఎస్ ఆఫీసర్ పురాన్ కుమార్ గారి సంఘటనే సాక్షాత్తు మనకు నిదర్శనం భారతదేశంలో పురాతన కాలంలో అమలు చేసిన కుల రాక్షసి విధానం మరల పునరావృతం అడుగులు వేస్తుందని చెప్ప డానికి ఈ మధ్యకాలంలో భారతదేశంలో దళిత దళిత ఇతరులకు పైన జరుగుతున్న దాడులే నిదర్శనం కాబట్టి ఈ దేశంలోనే మనవాద ఇతర అన్ని వర్గాల అన్ని మతాల అన్ని కులాల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజా సంఘాలు ఇలాంటి సంఘటనలను ఖండించాలని మేము విజ్ఞప్తి చేస్తూ పిలుపు నిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బండి రవి. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు అండగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

భారత్ షూ కంపెనీ కార్మికులకు ఒక నెల వేతనం అందజేత

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కురింజాలం గ్రామ పంచాయతీలో ఉన్న భారత్ షూ కంపెనీలోని 300 మంది కార్మికుల సమస్యలను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు గుర్తించారు. చైర్మన్ సంపత్ కుమార్, చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవి ఆదేశాలు మేరకు. కంపెనీ యజమాన్యం అందుబాటులో లేనందువల్ల కంపెనీ కాంట్రాక్టర్ తో చర్చించి కార్మికుల వేతనాలు, కనీస వసతుల పైన విచారించడం జరిగింది. ఎన్ హెచ్ ఆర్ సి తీసుకున్న చర్యలు వలన త్వరితగతిన కంపెనీ యాజమాన్యం మరియు కాంట్రాక్టర్ ఒక నెల వేతనం కార్మికులకు సోమవారం సాయంత్రం ఇప్పించడం జరిగింది. మరో నెల వేతనం త్వరలో ఇస్తామని కాంట్రాక్టర్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు హామీ ఇచ్చారు. కార్మికుల వేతనాలు ఇప్పించుటలో తోట్పడుతూ సహాయ సహకారాలు అందించిన జాతీయ చైర్మన్ సంపత్ కుమార్ కి మరియు చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవికి కార్మికుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వరదయ్యపాలెం మండల తహాశీల్దార్ వారికి ఈ విషయంపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సౌత్ ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ బి.జె.కిషోర్ కుమార్, సత్యవేడు నియోజకవర్గ చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్, సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ సుదీర్ బాబు,వరదయ్యపాలెం మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ మరియు సభ్యులు గవాస్కర్, జయచంద్ర, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలు బాగారాయాలి: ఎంఈఓ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ప్రారం భమైన ఎఫ్.ఎ 2 పరీక్షలు విద్యార్థులు బాగా రాయాలని రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలను సోమ వారం రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం మొక్కల చేను గిరిజనీకాలనీలో ప్రార్థన సమయానికి వెళ్లారు విద్యార్థులు ఎఫ్ ఎ 2 పరీక్షలు పరిశీలించారు అనంతరం గాంధీ గిరిజన కాలనీ, కల్లివెట్టు ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు రాస్తున్న పరీక్షల సామర్థ్యాలను పరిశీలించారు, పాఠశాలలో కిచెన్ గార్డెన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెలవాయి పరీక్షలు పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం భోజనం విధివిధానాలు పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పెట్టాలని కోరారు.

తిరుమలలో యాచకులు అనధికారిక హ్యాకర్ల తరలింపు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల కొండపై భద్రతా పరమైన దృష్ట్యా, అనుమతి లేకుండా నివసిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి సివి ఎస్ఓ మురళీకృష్ణ, ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీసులు, టిటిడి విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కళ్యాణకట్ట సమీపం, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్, పిఏసీ, నందకం, సిఆర్ఓ ఆఫీస్, జిఎన్సి ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న యాచకులు మరియు అనధికారిక హ్యాకర్లను గుర్తించి వారిని తిరుమల నుండి తరలించే చర్యలు కార్యక్రమం చేపట్టారు.ఇటీవల కొంతమంది స్థానిక హోటళ్లలో పనిచేస్తూ భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లు, హాళ్లను ఆక్రమించి అక్కడే బస చేస్తూ ఉన్నారని గుర్తించారు. వీరిలో కొందరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో శాంతి భద్రతలకు అంతరాయం కలుగుతోంది.దీనిని నివారించేందుకు తిరుపతి పోలీసులు, టిటిడి విజిలెన్స్, హెల్త్ అండ్ శానిటేషన్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గత మూడు రోజుల్లో 187 మంది యాచకులు,అనధికారిక హ్యాకర్లు గుర్తించబడి తిరుమల నుండి తిరుపతికి తరలించారు. అలాగే 73 మంది అనుమానితుల వేలిముద్రలు సేకరించి రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసులు స్థానిక హోటళ్ల యజమానులు, టీ షాపులు మరియు చిల్లర వ్యాపార నిర్వాహకులకు సూచనలు చేశారు.ఇకపై కూడా ఇటువంటి డ్రైవ్‌లు తరచుగా నిర్వహిస్తూ అనుమానితులను, అనధికారిక హ్యాకర్లను, యాచకులను తరలించే చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

వెంకటగిరిలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో పాల్గొన్న బొజ్జల

విశాలాంధ్ర - వెంకట గిరి : వెంకటగిరి పట్టణంలోని కళ్యాణ మండపంలో జరిగిన టీడీపీ సీనియర్ నాయకులు రాంబాబు నాయుడు మనవరాలు, రంగినేని చెంచ య్య నాయుడు కుమార్తె లాస్యశ్రీ ఓని ఫంక్షన్‌కి కుటుంబ సమేతంగా హాజరై శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆశీర్వదించారు.

పశు పోషణ పై మహిళలకు శిక్షణ

విశాలాంధ్ర -పాకాల : పాకాల మండలంలోని ఆదినపల్లి గ్రామ పంచాయతీ లోని మహిళలకు తిరుపతి పశు వైద్య విద్యాలయం నకు చెందిన ప్రొఫెసర్లు పశు పోషణ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆదినపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పశువుల పెంపకం, వాటికి వచ్చే వ్యాధులు, పశువులకు ఇచ్చే మేత రకాలు, గడ్డి రకాల పెంపకం, పాల దిగుబడి పెంచుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ,మేలు జాతి పశువుల ఎంపిక, పాల ఉత్పత్తుల తయారీ పై నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ పశువుల కొనుగోలుకు వివిధ బ్యాంకుల ఇచ్చే రుణాల గురించి వివరించారు. పాల ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాల్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పశువైద్యలయం ప్రొఫెసర్లు సుజాత, గంగరాజు, విజయ గీత, మంజరి,వెలుగు ఏపిఎం రామ్మోహన్ స్వయం సహాయక సంఘం సిసి ముని లక్ష్మి, సంఘమిత్రలు కల్పన , కుమారి మరియు మహిళలు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రాణ సంకటం

నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యంతో తరచూ ప్రమాదాలు.

విశాలాంధ్ర - చంద్రగిరి: జాతీయ రహదారిపై రాత్రిపూట ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నేషనల్ హైవే అథారిటీ (ఎన్ హెచ్ ఎ ఐ) అధికారుల నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డబ్బు వసూళ్లు ఫుల్ అభివృద్ధి నిల్:ప్రయాణికుల నుంచి టోల్ ప్లాజాల వద్ద నిత్యం భారీగా డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ, రహదారుల అభివృద్ధి, నిర్వహణ పట్ల అధికారులు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, రాత్రి వేళల్లో ప్రమాదాలకు అడ్డంకిగా మారే కీలక జంక్షన్ల వద్ద కనీస లైటింగ్ సదుపాయం కూడా కరువైంది.చీకట్లో మునిగిన కీలక జంక్షన్లు:గత వారం రోజులుగా సి. మల్లవరం జంక్షన్ మరియు చంద్రగిరి నూరు జంక్షన్ వద్ద హై మాస్ట్ లైట్లు వెలగడం లేదు. రెండు ప్రధాన కూడళ్ల వద్ద నిరంతరంగా చీకటి అలుముకోవడంతో, దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు దారి తెలియక, ఇతర వాహనాలను గుర్తించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ చీకటి కారణంగానే రాత్రి వేళల్లో ఈ ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టించుకోని అధికారులు:కీలకమైన జంక్షన్లలో లైట్లు వెలగక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా నేషనల్ హైవే అథారిటీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్షణమే స్పందించి, ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ జంక్షన్లలో హై మాస్ట్ లైట్లను బాగు చేయాలని, రాత్రి ప్రయాణికులకు భద్రత కల్పించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పతంగాల్ గ్రామంలో విషజ్వరాల విజృంభన

విషజ్వరాలనుండి ప్రజలను కాపాడండి సిపిఐ జిల్లా నేత డి.మహేష్ డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : నారాయణవనం మండలం కశింమిట్ట పంచాయతీ ఇప్పతంగాల్ గ్రామంలో గత నెల రోజులుగా డెంగ్యూ, టైఫాయిడ్ వైరల్ జ్వరాలతో అల్లాడుతున్నారు. ఇప్పతంగల్ దళిత వాడలో సుమారు 20 మంది ప్రజలు ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నారు. వైద్య అధికారులు పంచాయతీ అధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడనివైనం. కనీసం బ్లీచింగ్ కూడా చల్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు. ఒకపక్క ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ వైద్యం అందిస్తామని చెబుతూ పత్రిక ఆచరణలో చూపడం లేదు. ఈ జ్వరం సోకిన వారిలో ఎక్కువమంది చిన్న పిల్లలు ఉండడం గ్రామ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికైనా వైద్య అధికారులు గ్రామాన్ని పర్యటించికాపాడాలని గ్రామ ప్రజలు కాపాడాలని కోరుచున్నాం లేని పక్షంలో గ్రామంలో ఉన్నవారిని సమీకరించి నారాయణవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీడీవో కార్యాలయాన్ని



ముట్టడిస్తామని సీపీఐ జిల్లా సమితి సభ్యులు డి.మహేష్ హెచ్చరించారు.

ఎస్వీయూ నూతన విసి తాతా నరసింగరావును సన్మానించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నూతన విసి బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా ప్రొఫెసర్ తాత నర్సింగరావును సిపిఐ, ఎస్.వి.యు హాస్టల్ ఎన్ఎంఆర్ యూనియన్ నాయకులు. పుష్ప గుచ్చం ఇచ్చి శాలవుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విసి గారు స్పందిస్తూ మీ అందరి సహకారంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి సిపిఐ పార్టీ అన్ని విధాల తోడ్పాటు అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వ నాథ్, నాయకులు కే.వై.రాజా, డాక్టర్ ఆర్. బలరాం, ఎస్వియు, హాస్టల్ ఎంఎం ఆర్ యూనియన్ నాయకులు డి.సుధాకర్, కె.రాజశేఖర్, పి.ప్రసాద్, బి.రవీంద్ర,, కె.మణి కంఠ,హేమగిరి,దేశమ్మ, నాగభూషణమ్మ, గుణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు భరోసా

- ఎంఐఎస్ ద్వారా 26 కోట్ల జమ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు సూచనల మేరకు తోతాపురి జ్యూస్ మామిడి కాయలకు మార్కెట్లో ధర లేకపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకుని మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) ద్వారా కనీస మద్దతు ధర కిలోకు 4 రూపాయలుగా ప్రకటించింది. ఈ క్రమం తిరుపతి జిల్లాలో జూన్ 9వ తేదీ నుండి జూలై నెల చివరి వరకు కొనసాగింది. ఉద్యాన శాఖ సిబ్బంది పల్ప్ పరిశ్రమలు, ర్యాంపుల ద్వారా మొత్తం 5952 మంది రైతుల నుండి 65,014.159 టన్నుల తోతాపురి మామిడి కాయలను కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన కాయలకు గాను మంగళవారం రూ. 26.00 కోట్ల రూపాయలను ఎంపీసీఐ లింక్ ఉన్న రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతుల కష్టాన్ని గుర్తించి సకాలంలో స్పందించడంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారని, తమకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెన్ననాయుడు, ఉద్యాన శాఖ అధికారులకు, జిల్లా యంత్రానికి మామిడి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

అక్టోబర్ 30న శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

- పలు ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహెూత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్ప యాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు.మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపా లంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.(ఆర్జిత సేవలు రద్దు)అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

జిల్లాలో మామిడి రైతుల ఖాతాల్లో రూ.146.84 కోట్లు జమ

సబ్సిడీ జమ కాని రైతుల నుంచి వినతల స్వీకరణ

మూడు ప్రాసెసింగ్ యూనిట్లకు రాయితీలు నిలుపుదల : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: మామిడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాలోని 31,929 మంది మామిడి రైతుల ఖాతాలకు రూ.146.84 కోట్లు సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాల యంలోని సమావేశ మందిరంలో మామిడి రైతులకు సబ్సిడీ పై జిల్లా కలెక్టర్ విలేకరు లతో మాట్లాడుతూ. మామిడి రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించిన ప్రకారం జిల్లాలో 31,929 మంది రైతులకు సంబంధించి 3.67 లక్షల మెట్రిక్ టన్నుల మామిడికి రూ.146.84 కోట్లను నేరుగా రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు. ఇందులో బంగారుపాలెం మండలానికి చెందిన రైతులకు ఎక్కువ మొత్తం జమ అయ్యిందని తెలిపారు. జిల్లాలో 20 వేల మందికి పైగా రైతులకు లక్ష రూపాయలకు మించి సబ్సిడీ జమ కావడం జరిగిందన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో లేని విధంగా మామిడి రైతులకు సబ్సిడీ మద్దతు ధరలు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం అందించిందని చెప్పారు. ఈ - క్రాప్ బుకింగ్, క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం సబ్సిడీ పరంగా ఖచ్చితమైన నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. అర్హత కలిగి నగదు జమ కాని రైతులు ఆందోళన చెందనవసరం లేదని ఈనెల 30వ తేది వరకు తమ వినతులను ఆర్ ఎస్ కె, మండల, జిల్లా స్థాయి ఉద్యాన అధికారులకు సమర్పించవచ్చునని, వారి అర్హతను 48 గం.లలో నిర్ధారించడం జరుగుతుందన్నారు. రూ.5 లక్షలకు మించి సబ్సిడీకి సంబంధించి 21 మంది రైతులు ఉన్నారని, వీరి అర్హతను పరిశీలించి నగదు జమ చేస్తామన్నారు. గుడిపాల, పుంగనూరు, బంగారుపాళెం లోని మూడు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతు సంక్షేమాన్ని విస్మరించి కేవలం వ్యాపార దృక్పథాన్ని అవలంబించాయని దీంతో ప్రభుత్వం పరంగా పరిశ్రమల శాఖ నుండి ఎటువంటి సహకారం అందించడం జరగదని చెప్పారు. రైతులకు మేలు చేసే పరిశ్రమలకు మరింత ప్రోత్సాహకాలు, సహకారం అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కేవలం రాజయకీయంగా, వ్యాపారపరంగా మాత్రమే కాకుండా రైతుల సంక్షేమాన్ని కూడా కొంత వరకు దృష్టిలో ఉంచుకుని పని చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యానశాఖ డిడి మధుసూదన్‌రెడ్డిపాల్గొన్నారు.

స్వామివారి సన్నిధిలో మాజీ మంత్రి

విశాలాంధ్ర - పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం.శ్రీ స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర మాజీ మంత్రిమరియు పుంగునూరు నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దరెడ్డి రామచంద్ర రెడ్డి , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్, లలిత థామస్, ఆలయ మాజీ చైర్మన్లు మోహన్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఏపీఎన్జీవో అధ్యక్షుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ దర్శించుకున్నారు. స్థానిక ఎన్జీవో నాయకులు ఆయనకు స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం వేద పండితుల ఆశీర్వాదం ఇప్పించి స్వామి అమ్మ వాళ్ళ తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎన్జీవో అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్, సంయుక్త కార్యదర్శి బాలచంద్ర యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు రాఘవులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 17 నుండి 19 వరకు

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి.పవిత్రోత్సములు విశిష్టత:పరమాత్ముని శాస్త్రోక్తముగా అర్పించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యం కాని పని, అజ్ఞానులమైన, అశక్తులమైన, అల్పజ్ఞులమైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య - వార - మాస - పక్ష - నక్షత్ర - సంవత్సరములందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితం ఇవ్వదు. శ్రీమన్నారాయణునకు చేయు అర్చనా దోషము లతో పాటు, అన్ని దోషములు నివారింపచేయునది, సర్వాభీష్టములను అంతించునది, యజ్ఞ ఫలమును ప్రసాదించునది, మన ఆత్మ శరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము.అక్టోబర్ 16న అంకురార్పణ :శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారికి ఈ పవిత్రోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబరు 16వ తేదీన ఉదయం 9 గంటలకు ఆచార్య ఋత్విక రణం, సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణంతో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 17వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 18వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 19వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు. భక్తులు రూ. 516 చెల్లించి (ఇద్దరు భక్తులు - ఒక రోజుకు) సంపూర్ణ అర్చనా ఫలమును అందించు ఈ పవిత్రోత్సవ సేవ యొక్క వైదిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. సేవలో పాల్గొన్న వారికి ఒక పవిత్రమాలతోపాటు ఒక ఉత్తరీయం, రవిక మరియు అన్నప్రసాదం బహుకరించబడును. శ్రీవారి వార్షిక పవిత్రోత్సవాలు సందర్భంగా అక్టోబర్ 16న తిరుప్పావడ సేవను, అక్టోబర్ 17 నుండి 19 వరకు నిత్య కళ్యాణోత్సవం సేవలను రద్దు చేశామని ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.